


అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చే
ప్రథమ అధ్యక్షత్యములో మొదటి సలహాదారులు

# బాగా సహించుటవలన కలిగే బహుమానము

నేను యువకునిగా ఉన్నప్పుడు, సంఘములో ఒక తెలివైన జిల్లా అధ్యక్షునికి సలహాదారునిగా పనిచేసాను. ఆయన ఎడతెగక నాకు బోధించుటకు ప్రయత్నించారు. ఒకప్పుడు ఆయన నాకు ఇచ్చిన సలహా నాకు జ్ఞాపకమున్నది:"నువ్వు ఎవరినైనా కలిసినప్పుడు, వారు చాలా కష్టములో ఉన్నట్లుగా భావించుము, మరియు సగము కంటే ఎక్కువసార్లు అది నిజమౌతుంది." అప్పుడు నేను ఆయన నిరాశావాది అని అనుకున్నాను. ఇప్పుడు, 50 సంవత్సరాల కంటే ఎక్కువ కాలము తరువాత, ఆయన ప్రపంచాన్ని, జీవితాన్ని ఎంత బాగా అర్థము చేసుకున్నారో నేను తెలుసుకున్నాను.

మనందరము శ్రమలను ఎదుర్కొంటాము-కొన్నిసార్లు, చాలా కష్టమైన శ్రమలను ఎదుర్కొంటాము. ప్రభువు ఆయనతో మనం నిరంతరం ఉండేవిధంగా మెరుగుపెట్టబడి, పరిపూర్ణముగా అగుటకు శ్రమలగుండా వెళ్లుటకు మనలను అనుమతిస్తారని మనకు తెలుసు.

తన శ్రమలను చక్కగా సహించుట వలన కలుగు బహుమానము నిత్యజీవమునకు అర్హత పొందుటకు సహాయపడునని లిబర్టి చెరశాలలో ప్రవక్తయైన జోసెఫ్ స్మిత్‌కు ప్రభువు చెప్పెను.

"నా కుమారుడా, నీ ప్రాణమునకు శాంతి కలుగును గాక; నీ దుర్దశ, నీ శ్రమలు కొద్దికాలము మాత్రమే ఉండును;

"నీవు బాగా సహించిన యెడల, దేవుడు నిన్ను ఉన్నత స్థలమునకు హెచ్చించును; నీ శత్రువులందరిపైన నీవు జయము పొందెదవు" (సి మరియు ని 121:7-8).

ఒక జీవితకాలములో అనేక విషయాలు మనల్ని బాధిస్తాయి అందువలన బాగా సహించుట కష్టముగా అనిపించవచ్చును. వర్షము లేనప్పుడు పంటలపైన ఆధారపడిన ఒక కుటుంబానికి అది ఆ విధంగా అనిపించవచ్చును. "ఇంకెంత కాలము సహించాలి" అని వాళ్ళు ఆశ్చర్యపడవచ్చు. అది అంతకంతకు పెరుగుచున్న శోధన మరియు అసభ్యకరమైనవాటిని తట్టుకొనుటకు ఎదుర్కొనుచున్న ఒక యువతకు ఆ విధంగా అనిపించవచ్చును. భార్యను, కుటుంబాన్ని పోషించుటకు ఒక ఉద్యోగము కోసం అవసరమైన విద్యను అభ్యసించుచు లేదా శిక్షణ పొందుచున్న ఒక యువకునికి ఆవిధంగా అనిపించవచ్చును. ఉద్యోగం దొరకని వానికి లేదా వ్యాపారాలు మూతబడటం వలన ఒక దాని తర్వాత మరొక ఉద్యోగం పోగొట్టుకొన్న వానికి ఆవిధంగా అనిపించవచ్చును. వారికి లేదా వారు ప్రేమించే వారికి జీవిత ఆరంభములో లేదా ఆలస్యంగా కలిగే ఆరోగ్య మరియు శారీరక శక్తి క్షీణింపును ఎదుర్కొనుచున్న వారికి ఆవిధంగా అనిపించవచ్చును.

కాని ప్రేమగల దేవుడు మనం కష్టాన్ని సహించగలమా అని చూచుటకు మనముందు అటువంటి పరీక్షలను ఉంచరు కాని వాటిని బాగా సహించగలమా అని, తద్వారా మెరుగుపెట్టబడిన వారిగా అవ్వగలమా అని చూచుటకు ఇచ్చును.

పన్నెండుమంది అపొస్తలుల సమూహములో క్రొత్తగా పిలువబడిన ఎల్డర్ పార్లీ పి. ప్రాట్‌కు (1807-57) ప్రథమ అధ్యక్షత్వము ఇలా బోధించెను: "నీవు నియమించబడిన కార్యమునకు నీ పూర్తి ఆసక్తి అవసరము; . . . మెరుగుపెట్టబడిన అంబుగా చేయబడుటకు. . . పరిపూర్ణముగా మెరుగు పెట్టబడుటకు, అధికమైన శ్రమ, అధిక పని, అనేక కష్టాలను నీవు సహింపవలెను . . . నీ పరలోక తండ్రికి ఇది కావలెను; పొలము ఆయనదే; కార్యము ఆయనదే; ఆయన . . . నిన్ను సంతోషపెట్టును . . . మరియు నిన్ను ప్రోత్సాహించును."[1]

హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో, పౌలు బాగా సహించుట వలన కలుగు ఫలము గురించి మాట్లాడును: "మరియు ప్రస్తుతమందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు అయినను దానియందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చును" (హెబ్రీయులకు 12:11).

నేర్చుకొనుటకు, అభివృద్ధి చెందుటకు, మన శ్రమలు మన కష్టాలు మనకు అవకాశాన్నిస్తాయి, అంతేకాక అవి మన స్వభావాన్ని కూడా మార్చగలవు. తీవ్రమైన మన కష్టాలలో రక్షకునివైపుకు తిరిగినట్లైతే మనం సహించుచున్నప్పుడు మన ప్రాణాలు మెరుగుకాగలవు.

కాబట్టి, మనం జ్ఞాపకముంచుకొనవలసిన మొదటి విషయము ఎల్లప్పుడు ప్రార్థించుట (సి మరియు ని 10:5; ఆల్మా 34:19-29 చూడుము).

రెండవ విషయము ఏమిటంటే, వ్యతిరేకత, శోధన, లేదా మన చుట్టూ గందరగోళము ఏది ఉన్నప్పటికి- ఆజ్ఞలను పాటించుటకు నిరంతరము ప్రయత్నించుట (మోషైయా 4:30).

చేయవలసిన ఆవశ్యకమైన మూడవ విషయము ప్రభువును సేవించుట (సి మరియు ని 4:2; 20:31).

బోధకునికి సేవచేయుటలో, ఆయనను తెలుసుకొని, ప్రేమిస్తాము. ప్రార్థనలోను, మరియు నమ్మకమైన సేవలోను పట్టుదల కలిగి ఉంటే, మన జీవితంలో రక్షకుని హస్తమును, మరియు పరిశుద్ధాత్మ ప్రభావమును గుర్తించుటకు మొదలుపెడతాము. మనలో అనేకులు కొంతకాలము అటువంటి సేవచేసి, ఆ సహవాసమును అనుభవించారు. మీరు వెనుకకు తిరిగి ఆ సమయము గురించి ఆలోచిస్తే, మీలో మార్పులు సంభవించాయని మీరు జ్ఞాపకము చేసుకొంటారు.

చెడు చెయ్యాలని కలిగే శోధన తగ్గినట్లుగా కనిపిస్తుంది. మంచి చేయాలనే కోరిక పెరుగుతుంది. నిన్ను ప్రేమించి, నిన్ను బాగా యెరిగినవారు ఇలా చెప్పిఉండవచ్చు: “నువ్వు చాలా దయగా, ఎక్కువ సహనముగా మారావు. ఇంతకు ముందున్న వ్యక్తిలా నువ్వు లేవు.”

నువ్వు ఇంతకు ముందున్న వ్యక్తివి కాదు. నీ శ్రమకాలములో నువ్వు యేసు క్రీస్తుపైన ఆధారపడ్డావు కాబట్టి ఆయన యొక్క ప్రాయశ్చిత్తము ద్వారా నువ్వు మారావు.

ఆయనను వెదకి, సేవ చేసిన యెడల మీ శ్రమలలో ప్రభువు నీకు సహాయము చేయునని మరియు ఈ ప్రక్రియలో మీ ఆత్మ మెరుగు పెట్టబడునని నేను మీకు వాగ్దానము చేయుచున్నాను. మీ దుర్దశలన్నిటిలో మీరు ఆయనయందు నమ్మకముంచాలని నేను మీకు సవాలు చేస్తున్నాను.

తండ్రియైన దేవుడు సజీవుడని, మన ప్రతి ప్రార్థనను ఆయన విని, జవాబిస్తారని నేనెరుగుదును. ఆయన కుమారుడైన యేసు క్రీస్తు మన పాపములన్నింటికి వెల చెల్లించారని మరియు ఆయన యొద్దకు రావాలని కోరుచున్నారని నేనెరుగుదును. తండ్రి మరియు కుమారుడు మనలను కావలికాస్తున్నారని, బాగా సహించుటకు, మరియు గృహమునకు తిరిగివెళ్లుటకు ఒక మార్గమును సిద్ధపరిచారని నేనెరుగుదును.

## వివరణలు


1. *Autobiography of Parley P. Pratt,* ed. Parley P. Pratt Jr. (1979), 120.


---

## ఈ సదేశము నుండి బోధన

మన విశ్వాసాన్ని మరియు సహించుటకుగల మన సామర్థ్యాన్ని పరీక్షించుటకు మనందరికి సవాళ్లు కలవు. మీరు బోధించేవారికి గల అవసరతలు, సవాళ్లు పరిగణించండి. దర్శించేముందు, బాగా సహించుటకు వారికి ఏవిధంగా మేలైన సహాయము చెయ్యాలో తెలుసుకొనుటకు మీరు ప్రార్థన చెయ్యవచ్చు. ప్రార్థన, సేవ మరియు ఆజ్ఞలు పాటించుటతోపాటు అధ్యక్షులు ఐరింగ్ ప్రస్తావించిన సూత్రాలు, లేఖనాలు చర్చించుటకు మీరు పరిగణించవచ్చును. మీరు బాగా సహించుటకు మీకు సహాయపడిన మార్గాల వలన మీరేవిధంగా దీవించబడ్డారో మీ వ్యక్తిగత అనుభవాలను కూడా పంచుకోవచ్చును.

## యువత

### నా స్నేహితురాలు మరణించినప్పుడు


సమంత లింటన్ చేత
రచయిత్రి అ.సం.రాలోని యూటాలో జీవిస్తున్నారు


ఉన్నత పాఠశాలలోని మొదటి సంవత్సరములో నా స్నేహితురాలు మెదడులో రక్తనాళము ఉబ్బడం వలన మరుసటి రోజు మరణించింది. నేను సంఘ సభ్యురాలిని ఐనప్పటికి, నేనింకా వేదనపడ్డాను. ఏ విషయముకైనా పరలోకతండ్రి మరియు రక్షకుని వైపుకు తిరుగవచ్చునని నా జీవితమంతా నేను బోధించబడ్డాను, కాని ఇంతకు ముందెప్పుడు ఇటువంటి పరిస్థితి నాకు రాలేదు.

నాకు శాంతినిచ్చేది ఏదైనా –ఏదోఒకదానిని వెదికే ప్రయత్నంలో నేను గంటలకొద్దీ ఏడ్చాను. ఆమె మరణించిన తరువాత రాత్రి, నేను కీర్తనల పుస్తకమును తీసుకున్నాను. పేజీలు త్రిప్పుచూ, “Abide with Me; ’Tis Eventide” అనే కీర్తన దగ్గర ఆగాను (కీర్తనలు సంఖ్య 165). మూడవ వచనము నాకు ముఖ్యమైనదిగా అనిపించింది:

నాతో ఉండుము; ఇది సాయంకాల సమయము,
రాత్రి మాత్రమే కలదు
నేను నీతో సంభాషించకుంటే,
నా వెలుగును నీలో కనుగొనకపోతే.
నేను భయపడే లోకపు చీకటి,
నా ఇంటిలో నాతో ఉండును.
ఓ రక్షకుడా, ఈ రాత్రి నాతో ఉండుము;
చూడుము, ఇది సాయంకాలము.

ఈ వచనము నాలో గొప్ప శాంతిని నింపింది. ఆ రాత్రి రక్షకుడు నాతో ఉండటమే కాక, నేను ఏవిధంగా భావిస్తున్నానో యెరుగునని అప్పుడు నేను తెలుసుకున్నాను. ఆ కీర్తన ద్వారా నేను పొందిన ప్రేమ ఆ రాత్రిని గడుపుటకు సహాయము చేయడమే కాకుండా, నేను సహించిన ఇతర శ్రమలలో కూడా సహాయము చేసిందని కూడా నేను ఎరుగుదును..

lds.org/go/7176 వద్ద “Abide with Me; ’Tis Eventide” ను మీరు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.


© 2017 Intellectual Reserve, Inc చేత అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము:6/16 అనువాద ఆమోదము:6/16


First Presidency Message, July 2017 యొక్క అనువాదము. Telugu 97927 421

# వారును ఏకమై యుండునట్లు

ప్రార్థనా పూర్వకముగా ఈ పాఠ్యాంశమును అధ్యయనము చేసి, ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు ప్రేరేపణ కొరకు వెదకండి. ఉపశమన సమాజము యొక్క ఉద్దేశమును అర్థము చేసుకొనుట దేవుని కుమార్తెలను నిత్యజీవపు దీవెనలకు ఏవిధంగా సిద్ధపరుస్తుంది?

విశ్వాసము కుటుంబము ఉపశమనము

"తండ్రి యొక్క చిత్తానికి తన శరీరాన్ని, ఆత్మను తనకై తానుగా సమర్పించుకోవడం ద్వారా యేసు క్రీస్తు తండ్రితో పరిపూర్ణ ఐక్యతను సాధించెను" అని పన్నెండుమంది అపొస్తులుల సమూహమునకు చెందిన ఎల్డర్ డి. టాడ్ క్రిస్టాఫర్సన్ బోధించారు.

". . . నిశ్చయముగా వారి చిత్తాన్ని మరియు ఆసక్తిని మన గొప్ప కోరికగా మార్చుకోనంత వరకు దేవుడు మరియు క్రీస్తుతో మనం ఏకము కాలేము. అటువంటి వినయమును ఒక్క దినములో సాధించలేము, కాని మనం సమ్మతికలిగియుంటే, కాల క్రమములో, తండ్రి ఆయనలో ఉన్నట్లు ఆయన మనలో ఉన్నామనని ఈ ప్రక్రియలో ఖచ్చితముగా చెప్పగలిగే వరకు పరిశుద్ధాత్మ ద్వారా ప్రభువు మనకు బోధించును."1

ఈ ఐక్యత దిశగా ఏవిధంగా పనిచేయాలో ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలు లిండా కె. బర్టన్ బోధించారు: "మన నిబంధనలను చేసుకొని, పాటించుట రక్షకుని వలె అవ్వాలనే మన నిబద్ధత యొక్క వ్యక్తీకరణ. ఈ ఆలోచన ఏమనగా ప్రియమైన ఒక కీర్తనలో కొన్ని మాటలలో శ్రేష్టముగా వ్యక్తపరచబడిన దృక్పథం కొరకు శ్రమించుట: "నేనెక్కడికి వెళ్లాలని నువ్వు కోరెదవో, అక్కడికి నేను వెళ్లెదను. . .   నేనేమి చెప్పాలని నీవు కోరెదవో అది నేను చెప్పెదను. . . . నేనేమి అవ్వాలని నీవు కోరెదవో అది నేనౌతాను."

"క్రీస్తు యొక్క త్రోవను అనుసరించుటకు, అనుదినము, ప్రతీ వారము మనం ప్రయత్నిస్తే,  లోపల జరుగు యుద్ధాన్ని జయించుటకు, శోధనలు బాధించకుండా మానుటకు మన ఆత్మ  ఆధిక్యతను ధృవీకరించును " అని కూడా ఎల్డర్ క్రిస్టాఫర్సన్ గుర్తుచేసారు.3

దేవుని చిత్తముతో మన చిత్తాన్ని ఐక్యము చేసే ప్రయత్నము వలన కలుగు దీవెనల గురించి యువతుల ప్రధాన అధ్యక్షత్వములో రెండవ సలహాదారిణియైన నీల్ ఎఫ్. మ్యారియట్ సాక్ష్యము చెప్పారు: "నా విధానములో పనులు చెయ్యాలనే  మర్త్యకోరికను త్యజించుటకు  నేను ప్రయాసపడ్డాను, చివరికి నా విధానము లోపముయుక్తమైనది, పరిమితమైనది మరియు యేసు క్రీస్తు యొక్క మార్గము కంటే అల్పమైనదని తెలుసుకున్నాను. '[మన పరలోకతండ్రి యొక్క] మార్గము ఈ లోకములో సంతోషమును, మరియు రాబోవు లోకములో నిత్యజీవితమునకు నడిపించును.'"4 మన పరలోక తండ్రి మరియు ఆయన కుమారుడైన యేసు క్రీస్తుతో ఏకమగుటకు వినయముతో ప్రయత్నిద్దాము.

## అదనపు లేఖనాలు మరియు సమాచారము

యోహాను 17:20-21; ఎఫెస్సీయులకు 4:13; సిద్ధాంతము మరియు నిబంధనలు 38:27; reliefsociety.lds.org

## వివరణలు

1. డి. టాడ్ క్రిస్టాఫర్సన్, "That They May Be One in Us," Liahona, నవం. 2002, 72, 73.
2. లిండా కె. బర్టన్, "The Power, Joy, and Love of Covenant Keeping," Liahona, నవం. 2013, 111.
3. డి. టాడ్ క్రిస్టాఫర్సన్, "That They May Be One in Us," 71.
4. నీల్ ఎఫ్. మ్యారియట్, "Yielding Our Hearts to God," Liahona, నవం. 2015, 32.

**దీనిని పరిగణించుము**
దేవుని చిత్తాన్ని చేయుట ఆయనవలె మరింతగా అగుటకు మనకు ఏవిధంగా సహాయపడును?

© 2017 Intellectual Reserve, Inc చేత అన్ని హక్కులు కలిగియున్నది.   అ.సం.రాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము:6/16    అనువాద ఆమోదము:6/16
Visiting Teaching Message, July 2017 యొక్క అనువాదము. Telugu 97927 421